# వైభవంగా ప్రారంభమైన కోటమైసమ్మ జాతర







కామేపల్లి సాక్షి శ్రీ : దేవాదాయ శాఖ ఖమ్మం జిల్లా కామేపల్లి మండలం కొత్త లింగాల గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ కోట మైసమ్మ అమ్మవారి వార్షిక ఉగాది జాతర మహోత్సవములు బుధవారం మొదటి రోజులో భాగంగా కలశ స్థాపన పూజా కార్యక్రమములు ప్రారంభమయ్యాయి. దేవాలయమును విద్యుతాలంకరణ, పూలతో అలంకరించారు. ఈ కార్యక్రమములో మాజీ ఎంపీటీసీ రాంరెడ్డి జగన్నాథరెడ్డి దంపతులు, స్థానిక సర్పంచ్ ఇట్టా.శ్రీనివాసరావు, ఈ వో కె వేణు గోపాలచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి జాతరను ప్రారంభించారు. దీంతో భక్తులు భక్తి శ్రద్దలతో కోటమైసమ్మ తల్లికి పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి భూక్యా రమేష్, జూనియర్ అసిస్టెంట్ బి వరప్రసాద్, సత్యనారాయణ, పూజారి బి పుల్లయ్య శర్మ, గ్రామస్తులు ఎడ్లపల్లి బాబు,తోటకూరి శ్రీనివాసరావు, కమటం వెంకటేశ్వర్లు, రాయల కోటయ్య, బొందల వెంకటేశ్వర్లు, ఎరుకల సురేష్, జక్కా రవీందర్, హెచ్. బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. దీంతో గ్రామంలో పండగ వాతావరణం చోటు చేసుకుంది.

# ముస్లిం సోదరులకు రంజన్ తోఫా పంపిణీ






కామేపల్లి సాక్షి శ్రీ : మండలంలోని ముస్లిం సోదరులకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చిన రంజాన్ తోఫా లను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రాంరెడ్డి గోపాల్ రెడ్డి బుధవారం అందజేశారు. మండలంలోని పాతలింగాల గ్రామంలో రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రాంరెడ్డి గోపాల్ రెడ్డి చేతుల మీదుగా పేద ముస్లిం లకు ఈ తోఫా కిట్లు పంపిణీ చేశారు. అదే విధంగా మండలంలోని 9 మస్జిద్ లలో కూడా ముస్లిం మైనారిటీ సంఘం అధ్యక్షుడు సయ్యద్ ఇమామ్ ఆధ్వర్యంలో ఈ రంజాన్ తోఫా కిట్లను పంపిణీ చేశారు. అనంతరం ఆయన ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం అందించిన రంజాన్ తోఫా లను సద్వినియోగం చేసుకొని పండగను ఘనంగా జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ కిన్నెర సుజాత, మాజీ ఎంపీటీసీ రాంరెడ్డి జగన్నాథ్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.